నవంబర్ 6, 2002

డిబిఒడి సం.బిపి.బిసి.40/21.05.004/2002-03

షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులన్నింటికీ

(ఆర్ఆర్‌బి లు, ఎల్ఎబిలు మినహా)

మహాశయా,

**సన్నకారు, ఉపాంత రైతులకు ప్రత్యకమైన ఒకేసారి పరిష్కార (ఒటిఎస్) పథకం**

ప్రభుత్వరంగ సంస్థలు, సన్నకారు, ఉపాంత రైతులకు రూ. 50,000/- వరకు ఋణాలకు సంబంధించిన ప్రత్యేకమైన ఒకేసారి పరిష్కార పథకం మార్గదర్శక సూత్రాలను రూపొందించిన మార్చి 22, 2002 నాటి మా సర్క్యులర్ డిబిఒడి సం.బిపి.బిసి.80/21.04.117/2001-02 చూడండి. అందులోని పేరాగ్రాఫ్ 2 (i) (డి) ప్రకారం, ఈ మార్గదర్శక సూత్రాలు డిసెంబర్ 31, 2002 వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

2. మార్గదర్శక సూత్రాల అమలు కాలాన్ని పొడిగించమని బ్యాంకుల నుంచి ప్రభుత్వానికీ, రిజర్వు బ్యాంకుకూ అభ్యర్థనలు వచ్చాయి. పై అభ్యర్థనలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలలో నెలకొన్న కరువు/వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, భారత ప్రభుత్వంతో సంప్రదించి, మార్గదర్శక సూత్రాల అమలు కాలాన్ని మరో మూడు నెలల కాలానికి అంటే మార్చి 31, 2003 వరకు పొడిగించాలని నిర్ణయించడమైంది.

3. ఈ లేఖ ముట్టినట్లు తెలియజేయండి.

మీ విశ్వసనీయుడు

(బి. మహాపాత్ర)

జనరల్ మేనేజర్